


# తలపుల మలుపుల్లో...

♦ యం. జానకీరాణి ♦

నారాయణరావు ఆఫీసు విడిచేసరికి మునిమాపు వేళైంది. ఎంత మహాపట్నంలో, ఎంతమంది ఆప్తులమధ్య వున్నా, ఎంత సందడిలో వున్నా దిగులుగా వుండే సమయమిది. రుక్మిణి ఏం చేస్తూంటుందో అనుకున్నాడు. రిక్షా త్వరగానే పోతోంది. కానీ తన మనస్సే దానిని అధిగమించి, ఒక గజం, రెండు గజాలు, ఒక ఫర్లాంగు ముందుకు పరుగెత్తుతోంది. పూర్తిగా యింటికి చేరినట్లు ఊహించుకోవడం లేదు అతను. ఆ సౌఖ్యం, ఆ ఆప్యాయతా ముందు వూహించుకోవటం, దాన్ని ఊహాలోనైనా అనుభవించేయడం అతనికిష్టం లేదు—ఇల్లాగే రుక్మిణితో కలిసివున్నప్పుడు ఆఫీసు, అక్కడి పని, మెదడుకి పని చెప్పి ఒంపాలో పని చేసే సంఘటనలు, మనస్సు చివుక్కుమనే సందర్భాలు వూహించుకోవడంకూడా అతనికిష్టం లేదు. కావాలంటే రెండు వూహలు చేయగలడు. కానీ చేయడు—చేసుకోడు. వాకిట్లోని సన్నజాజిపూలు రెండు త్రుంపుకుని వాసన చూస్తూ, తలుపుకొట్టాడు. తలుపులు తెరుచుకున్నాయి. పదిమాట్లు చెప్పాడు రుక్మిణికి, ఆ ముదురునీలంరంగు జరీ చీర సాయంత్రం పూట కట్టుకోవద్దని—'నల్లగా, మబ్బుపట్టిన ఆకాశం, ఆకాశం చివర్ల మెరిసే మెరుపులు జ్ఞాపకం వస్తాయి; దిగులుగా అనిపిస్తుంది' అని. కానీ వినదు.

తలుపులు తీసిన రుక్మిణి నవ్వలేదు. లోపలికి వెళ్ళి, తువ్వాలు తెచ్చి, తలుపు కర్టెను తొడుంగా పుచ్చుకుంది.

# ★ తలపుల మలుపుల్లో.... ★

"పదండి, స్నానం చేద్దురు గాని. నేనే వంచి యిస్తాను," అన్నది.

"కాఫీ త్రాగి..."

"అలా కాదు—మీ మహాలక్ష్మి పిన్ని గారి సత్యం పోయాడని కార్డు వచ్చింది."

నారాయణరావు నిర్ఘాంతపోయాడు.

"సత్యమా! సత్యం! ఏదీ కార్డు?! ప్చ్! పాపం, నిండా పాతికేళ్ళయినా లేవు. ఏం జబ్బో—మొన్న మధ్యనే ఉద్యోగంలో చేరాడని అమ్మ వ్రాసింది." కార్డు చదివి స్నానానికెళ్లాడు నారాయణరావు. ఎప్పుడో చూశాడు అతను సత్యాన్ని. దగ్గరి బంధువులే ఐనా, ఎక్కువ రాకపోకలు లేవు. వాళ్ళకీ, తమకూ. పాపం సత్యం!

మహాలక్ష్మమ్మగారికి పెద్ద తనంలో ఎంత కష్టం వచ్చింది! అన్నట్లు, సత్యానికి పెళ్లయిందికదూ?" అన్నాడతను కాఫీ గ్లాసు తీసుకుంటూ.

రుక్మిణి అతని తల తుడుస్తోంది. "మీకు జ్ఞాపకం లేదండీ? ఆ క్రిందటి వేసవిలో మీరు గుంటూరు వెళ్లారు—పాపం, కష్టమంతా ఆపిల్లది. జీవితమంతా ఎల్లాగో! నిజానికి ఆడదానికి భర్తపోడితే సౌఖ్యం—నూరేళ్ల జీవితం యిప్పుడే తెల్లారింది" అన్నదామె.

నారాయణరావు తువ్వాలు తీసుకు వెళ్లి దణ్ణెంమీద ఆరేసి వచ్చాడు.

"ఇంత చిన్నతనంలో భర్తపోతే, ఆ పిల్ల బ్రతుకంతా అధ్వాన్నమేగాదటండీ! మగమహారాజులైతే......"

"మగవాళ్ళకి మాత్రం లేదంటావా కష్టం భార్య పోతే?" అన్నాడతను.

"ఏం కష్టమండీ? ఏడాది తిరిగేసరికి క్రొత్తపెళ్లికొడుకుల్లాగా తయారవుతారు.."

నారాయణరావుకి బాగుండలేదు యీ మాటలు, ఏమీ కాదు. స్త్రీలకి లోకం సానుభూతి ఎక్కువగా వుంటుంది. 'అయ్యో ఆమె పసుపు, కుంకుమ' అని అంతా కన్నీళ్లు కారుస్తారు. ఓదారుస్తారు. ఆ ఓదార్పువల్లనే ద్విగుణీకృత మౌతుంది, వితంతువు దుఃఖం. మగవాడికంటావా? ఎంతబాధైనా అగ్ని పర్వతం లాగా లోపల్లోపల యిముడ్చుకోవలసినదే."

నారాయణరావు క్రుక్క తిప్పుకునే నిమిత్తం సిగరెట్టు తీశాడు. రుక్మిణి ఒక్క నిముషం అతనివంక చూసి లోపలికి వెళ్ళింది.

సిగరెట్టు అంటించుకున్నాడతను. అతనికి తెలుసు రుక్మిణి లోపలకువెళ్ళి ఏంచేస్తోందో లోపలగిన్నెలు, గరిటెలు, పెపు చప్పుళ్ళవుతున్నాయి. కానీ వీటన్నింటికంటే ఎక్కువ వేగంగా, విరామంలేకుండా రుక్మిణిమెదడు పనిచేస్తోందని తెలుసు నతనికి. తను యిప్పటి మాటలనుగురించి ఆలోచిస్తోంటుందామె. 'ఈయన చెప్పిన దానిలోకూడా నిజంవుందా?' అని పరిశీలిస్తుంది కొంచెం వ్యవధి తీసుకుని. నారాయణరావుకళ్లు సగం మూసికొని ఆకాశంకేసి, నక్షత్రాలకేసి చూశాడు. అతనికి బాగుంది రుక్మిణిపద్ధతి. తనలో తెల్లారితే స్త్రీ మెలిగేవారంతా యింత ఆలోచనశక్తి, ఓపిక కలిగినవారైతే ఎంత బాగుండును! తనకి ఎంత పేరువచ్చును 'మనిషిగా' అనుకున్నాడు.

"మీరు అంటారు కానీండీ, నిజంగా ఆడవాళ్ళకున్నంతకష్టం మగవాళ్లకుండదండీ! ఆడవాళ్లకైతే జీవితానికంతకీ ఆధారం పరమావధి భర్తమాత్రమే..." పెద్ద మాటలు వాడగలిగినందుకు ఆశ్చర్యపోతూనే మాట్లాడింది రుక్మిణి"...కానీ మగవాళ్లకి, ప్రపంచంలోని అనేక వ్యసనాలలో భార్యతో కాపురంఒకటి. 18 ఏళ్ల పెండ్లైన పిల్లకి, భర్త ముక్కుమొహం తెలిసినా తెలియకపోయినా, అతనే తనజీవిత సర్వస్వం అనుకుంటుంది. కానీ 22 ఏండ్ల మగవాడికి అల్లాకాదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన స్త్రీ తనకు పరాయిదే అనుకుంటాడు. ఆమెను చూడకపోతే"...

అర్థంలేని వాదనచేస్తే, అతను నవ్వుతాడు. అట్లాగే నవ్వాడు ఇప్పుడు.

రుక్మిణి కిటికీదగ్గర నిల్చొని బయటకు చూడసాగింది.

"చూడు రుక్కూ! మీ ఆడవాళ్ళందరికీ తమకే జీవితంలో ప్రేమించేశక్తి వున్నదని ఒక గర్వం. ఆత్మార్పణం చేసుకోగలమని ఒకధీమా. మగవాడు సాగరునిలాగా తనలో తానే ఘోషపెడుతూ, బాధని ఎప్పటికప్పుడు వెనక్కులాక్కుంటూ వుంటాడు. ఎవరికి తెలుస్తుంది అతని హృదయంలోని బాధ. స్త్రీకి తన భర్తనిగురించి ఎన్ని తీయని కలలు, మధురమైన, పవిత్రమైన ఆలోచనలుంటాయో, ముఖం చూడకపోయినా తన భార్యఐన వ్యక్తినిగురించి పురుషునికీ అన్ని ఆలోచనలుంటాయి.

నిత్యజీవితంలో అతను పాల్గొనవలసిన కార్యక్రమాలు, వ్యాపకాలు ఎక్కువ కాబట్టి, జీవితాన్ని స్తంభీభూతం చేసుకోలేడు పురుషుడు" అన్నాడతను.

"మగవాళ్ళు దినచర్యలో మర్చిపోతారు అన్నీ. వారి హృదయాలకి తీరికుండదు బాధపడ్డానికి" అన్నది రుక్మిణి.

"అంత ఇదిగా తీసిపారేయకు రుక్కూ, ఆడవాళ్ళకి దుఃఖంపొందే సావకాశం ఎక్కువగా వుంటుంది. బాహ్యాలంకరణ విషయంలో మనవాళ్లు విధించే ఆంక్షలను బట్టికూడా. వితంతువు జీవితం దుర్భరమైనదిగాను, ఆమెదుఃఖం భయంకరమైనదిగాను కనుపిస్తాయి."

రుక్మిణి అందుకుంది. "అదే నేననేది. స్త్రీకి జీవితంలో ఆ దుఃఖం అన్నిటినీ మించి పెనుభూతమై, ఆమెను పీల్చి పిప్పిచేస్తుందనీ–పురుషునికి ఎన్నటికీ అల్లా కానేరదని–"


ఇంక వాదన లేదని చెప్పడానికి సూచనగా ఆమె నావిట్లో దీపంవేసి, అతని చేతికి పత్రిక నందించింది.

ఒక గంట గడిచాక నారాయణరావు లేచి వెళ్ళి, డ్రాయరులోంచి కార్డులుతీసి, మహాలక్ష్మమ్మగారికి, తనతల్లికి, సత్యం మామగారికి వుత్తరాలు వ్రాశాడు. అవి పోస్టుచేయడం మర్చిపోకుండా వుండే నిమిత్తం, తను


తప్పక చదవండి! మంచి పుస్తకం!

నేడే ఒక పుస్తకం కొనండి.

చక్కని ఇతివృత్తం: కమ్మని నవల




జ్ఞానం ఒకరివల్ల నేర్చుకొనేదికాదు. ఎవడికి వాడు అనుభవ పూర్వకంగా గ్రహించాలనే సత్యాన్ని చాటే రసవంతమైన రచన

రూ. 1-25

దక్షిణ భాషా పుస్తక సంస్థ ఆదరంతో ప్రకటితం.

మీ మామూలు బుక్ షాపులో కొనండి లేదా మాకు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.



మీ సౌందర్యపోషణకు-రవి టాయిలెట్స్




రవి గ్లిసరిన్ సోప్ మీ శరీరలావణ్యమును వృద్ధి చేయును

రవి వెజిటబుల్ హేరాయిల్: మీ కేశములను విరివిగా పెంపొందించును.

రవి స్నో: మీ ముఖ విలాసమును అభివృద్ధి చేయును.

సోల్ ఏజంట్లు: ది న్యూ స్టార్ & కో., మద్రాసు-21

Swastik

ఉన్నాడు ధరించబోయే లాల్చీ జేబిలో దాచాడు.

ఆ తరువాత వంటింట్లో పీట వాల్చుకుని రుక్మిణిని చూశాడు. విసుగులేకుండా ఆమె చేసే పనులను చూస్తూ, ఆమెతో ఏవో కబుర్లు చెప్పాడు. ఆమె వడ్డించేలోపున, పెరట్లోకి వచ్చి, అల్లుకున్న సన్నజాజి తీగనున్న పూలన్నీ కోశాడు. వెండిగిన్నెలో వాటిని పోసి, దారపుబంతి, సూది తెచ్చి అందులో వుంచాడు. తను పూలు గ్రుచ్చితే ఓర్వలేకుండి రుక్మిణి. అందుకని అతను పూలు గ్రుచ్చుతుంటా, నాటక చూసి, ఆనందంతో, ముఖంలో కళ్ళు మూసుకొన్నాడు. రుక్మిణి కేకేయగానే వెళ్ళి భోజనంచేశాడు.

* * *

ఉదయం పదకొండు గంటలకి ఎప్రేటే ఖాళీచేసింది రుక్మిణి. కాగితంలో దాన్ని దులిపి, నాలుగు సిగరెట్టు ముక్కలు లెక్కపెట్టింది. కాగితంతో సహా చెత్తబుట్టలో పారేసి, సోపుతో చేతులు కడుక్కుంది. నవ్వొచ్చింది - చుట్టు ప్రక్కల యిళ్ళలో మనుష్యులున్న అలికిడి కూడా కావడంలేదు. కాబట్టే, మగవాళ్ళు ఆఫీసులకి వెళ్ళేసరికి, యిల్లా చప్పబడి, నిశ్శబ్దమైపోతాయెందుకో యీ యిళ్ళు అనుకొంది.

నారాయణరావు డ్రాయరు, అలమారు చాలా చెత్తగా వున్నాయని రుక్మిణి కొన్ని రోజులుగా అనుకుంటోంది. డ్రాయరు తీసి క్రిందపడేసి, దులిపింది. అలమారులో పుస్తకాలన్నీ తీసి ఒక్కటొక్కటే దులిపి, అలమారు చీపురుతో తుడిచి, క్రొత్త కాగితాలు పరిచింది. పుస్తకాలలో మరీ అట్టలు మాసి నట్టున్న వాటికి బ్రౌను పేపరు అట్టలువేసింది. పుస్తకాలన్నీ సర్దింది.


12-30 కి మళ్ళీ సోపుతో చేతులుకడుక్కుని పడకకుర్చీలో వాలింది. ఎదురుగా స్టూలుమీద వున్నది నిన్నటి పోస్టుకార్డు. వంగి, అది తీసుకుని మళ్ళీ చదివింది రుక్మిణి. తను ఎన్నడుచూడని సత్యంభార్య - ఆ పదిహేడేళ్ళ కన్య మెదిలింది మనస్సులో. పాపం-పదోరోజు కాబోలు యీనాటి కార్డు వెనక్కి త్రిప్పి, నారాయణరావు పేరు, చిరునామా చదివింది. 'పోస్టుముద్ర ఎంత నల్లగా, మొద్దుగా పడిందో - ఇదేవిచారంగా కనిపిస్తోంది,' అనుకుందామె.

పోయింది సత్యంకొట్టి తనువా కా వచ్చింది వారం. అతీగాని సత్యంభార్య పోతే తనకు తెలిసేదికాదు. 'నిజం! ఆ అమ్మాయికి యీ దుఃఖంకంటే మరణమే మేలు,' కార్డు స్టూలుమీదపడేసి, వెనక్కి వాలింది రుక్మిణి.

సన్నజాజి పందిరివంక చూస్తే ఆమెకు నారాయణరావు జ్ఞాపకంవచ్చాడు. ఆఫీసులో యీపాటికి ఏంచేస్తుంటారో! ఏంచేస్తేనేం, సాయంకాలం యింటికివస్తూనే తనని చూసి, అన్నీ మర్చిపోతారు. అమావాస్య రోజుల్లో కూడా చీకటి పడితేగానీ, కోయరు సన్నజాజులు ఎన్నిసార్లు చెబుతాను, పురుగు, పుట్ర వుంటాయని, కానీ వినరు. 'నీకు సన్నజాజులు తప్ప మరొక పువ్వు పనికిరాదు' అంటారు. 'సాయంకాలం కాగానే సన్నజాజులు లేకపోతే నువ్వు శోభించవు' అంటారు. ఏమిటో!"

రుక్మిణి కళ్ళు విప్పుకుంది. ఆమె కాలు తగిలి స్టూలు, తలక్రిందులై, క్రిందపడిపోయింది. వంగి, స్టూలు సరిచేసి, మళ్ళీ ఆకార్డు తీసుకుంది. 'మరణం చెప్పి వస్తుందా. వయస్సుతోనిమిత్తం వున్నదా! ప్రపంచంలో ఒక మనిషి ఎంతవరకు ఉపయోగకరం అని గమనించి వస్తుందా మృత్యువు! ఏనాటి కథలో!'

సన్నజాజి పందిరి, నారాయణరావు తన కళ్ళల్లో మెదలగా రుక్మిణి ముఖం వెలవెలబోయింది యీ ఆలోచనలో. తనుపోతే! అప్పుడు-తను లేకపోతే! తన తన మరణాన్ని గురించే కొట్టి ఏవిధంగా

# ★ తలపాలమలుపుల్లో... ★

పాడు ఆలోచన అనిపించలేదు రుక్మిణికి.

'సాయంకాలం ఆయన వస్తారు యింటికి. సన్నజాజి పందిరి చూస్తుంటే, తనే జ్ఞాపకం వస్తుంది ఆయనకి!

రుక్మిణి లేచికూర్చుంది. వణికే వ్రేళ్లతో కాగితాన్ని, నారాయణరావు వ్రాయట్లో పెట్టేసింది.

పుస్తకాలన్నీ దుమ్ము కొట్టుకుని వుంటాయి. పర్దవాళ్ళకి ఆయనా దుమ్ము పుస్తకాలనే, తన అందమైన వేళ్ళతో తీసుకుని, పేజీలు తిరగేస్తారు. ఆ పేజీల మధ్య దేని కోసమో వెదుకుతారు. కాఫీ త్రాగుదురుగాని లేవండి అనరెవ్వరూ.'

రుక్మిణి లేచి, కాగితం చేతికి తీసి, చించేసింది. ముక్కలు చేసి అవతల పారేసింది. కొత్తబట్టలు ఆరేయేమోఅనుకుంటూవెళ్లింది. ఆ అనుకోవడంలోనే మిళితమై, ముసురుకుంటున్నాయి ఆలోచనలు. మనస్సులోని ఆలోచనలు రెండుపొరలుగా వున్నాయి. పైపొరలోంచి స్పష్టంగా కనిపిస్తోంది రెండోపొర. తీసివేద్దామంటే పోనిపొరఅది.

'డాబ్లోని నీలంచీర—ఈచీర ఏమౌతుంది తను లేకపోతే—ఈ చీరను చూస్తూనే బాధపడుతూ ఆయన?' రుక్మిణి కళ్లలో నీళ్ళు తిరిగాయి. అతను మెరుపుతీగలన్న జరీ పోగులు చెదిరాయి ఆమె కళ్ళముందు.

చీరతెచ్చి లోపల వేసింది రుక్మిణి. 'వద్దంటుంటే వినక తీయించారు ఆ ఫోటో. తనకసలే ఫోటోఅంటే బెరుకు. అలాంటిది ఆయన వెంటవుండి తీసుకవెళ్లి, స్టూడియోలో వాళ్లంతా నవ్వేంత హంగామా చేసి తీయించారు ఆ ఫోటో. ఫోటో తీస్తోంటే, తన ఎదురుగానిలబడి, తన ముఖాన నవ్వు, సిగ్గు మెరిసేటట్లుగా చేశారు. తన కళ్లలో మెరుపులు, పెదవులపై పోయిన చిరునవ్వు—జీవితంలోని ఆనందమంతా నాదేనేమోఅన్నట్లుంది ఆ ఫోటోలో తను. దానిని ఎన్లార్జి చేయించి, టేబిలుమీద పెట్టుకున్నారాయనే టేబిలుమీద వున్న తనని చూసి ఏమైపోతారు? పిచ్చివారైపోరూ? అసలే ఆకళ్లతో మరో స్త్రీని చూడడం సాధ్యమా ఆయనకి." అహోరాత్రులూ మనిషి తనని రాకన్మని పిలుస్తోందనుకుని, పిచ్చిమనిషిలా వరుసలు పెడతారు..."

రుక్మిణి మంచంమీద వ్రాలిపోయింది. ఆమెకి అపురూపాని దుఃఖం వస్తోంది. ఈ గోడలు, తలుపులు, కర్టెన్లు అన్నీ నారాయణరావుకి హృదయవిదారకంగా గోచరిస్తాయి. ప్రతి వస్తువు తనని గురించిన స్మృతులు లేపుతూ, ఎడతెరిపిలేని గాయాలు చేస్తుంటుంది మనస్సులో.

దిండులో ముఖందాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది రుక్మిణి. భర్త దీనవదనం, జుట్టు రేగిపోయి, గడ్డం పెరిగిపోయిన అతని ముఖం కనిపిస్తోంది. మూర్తీభవించిన శవంలా వున్న అతని మూర్తి నిలుస్తోంది. ఎంతోసేపు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది రుక్మిణి.

* * *

ఆ సాయంకాలం నారాయణరావు రిక్షాలోఎక్కి, వరుసలు పెట్టే మనస్సుతో యింటికి వచ్చారు. సన్నజాజితీగకి క్రింద


## ఇవి తెలుసుకొని మీరు సుఖపడండి.



సంసార జీవితం అనుభవించుచూ కూడ, అవసరమగు మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి ప్రపంచంలో వివిధ దేశాలలో గల ప్రముఖ డాక్టర్లు, నవీనముగా కనుగొన్న, 21 మార్గాలు 'సంతానమ్ము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అందుకు కారణాలు, కలిగేమార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అనుభవజ్ఞులైనవారి సూచనలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. గారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం వెల రు. 3.50. పోస్టుఖర్చులు ఉచితం. మీకు వలసి తీరవలసిన పుస్తకం ఇది క్రిందిచోటనే దొరుకును. మూర్తి & [illegible] 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 ఈ ఉత్తరం వ్రాసి మీరు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టుద్వారా తెప్పించుకొండి.

SWASTIK

—ానికి మొగ్గలు కనుపించక, తలుపుతట్టాడు. ఎవరూ తీయకనే తెరుచుకొన్నాయి అవి. సావిట్లో తన టేబిలుదగ్గర కూర్చునుంది రుక్మిణి. ఆమెనుచూసి 'అమ్మయ్యో' అని నిట్టూర్చాడు. నారాయణరావు ఎఱ్ఱ జరీ అంచు తెల్లని చీరకట్టుకుంది ఆమె. ఆమె తల్లో సిగ్గుసిగ్గుగా, నవ్వబోతూ వున్నాయి సన్నజాజులు.

తలుపు చప్పుడుకి వెనక్కి తిరిగింది ఆమె. తెల్లగా, చల్లగా నవ్వి, కాఫీ తెచ్చి యిచ్చింది.

"రుక్కూ, రోజూ యీ ఘోరవార్తలు ఏమిటో నాకు అర్థంకావడంలేదు. నా చిన్ననాటి స్నేహితుడు, సూర్యనారాయణ అని చెప్పేవాడిని చూడు-అతని భార్య పోయిందట పాపం.. "

రుక్మిణి మౌనంగా, అతను కిందపెట్టేసిన గ్లాసు తీసుకుని లోపలికి వెళ్ళింది. నిన్నటి సంభాషణ మెదిలింది నారాయణరావు మనస్సులో. అల్లాంటి వాదనచేసిన రుక్మిణి మనస్సుకి ఏంపడుతుంది యీ వార్త? సూర్యనారాయణని యీపాటికి పెళ్ళిపీటలమీద వూహించుకుంటూ వుంటుందామె. ఆమె దృష్టిలో భార్యపోయిన పురుషుడు దుఃఖంతో క్రుంగిపోడు... ప్చ్, అనుకున్నాడు నారాయణరావు.

అతను లోపలికి వెళ్ళేసరికి, ఆమె వంట ప్రయత్నంలోవుంది. "ఆ సూర్యనారాయణని తలుచుకుంటే దిగులుగావుందండీ పాపం మగాళ్ళకేంలే అనుకుంటుంది లోకం కానీ-పాపం! ఎవరికేం తెలుస్తుంది వాళ్ళబాధ," అన్నది మెల్లిగా.

అప్పుడే వర్షించి, వెలిసిన ఆకాశంలాగా, నిర్మలంగా వున్నాయి ఆమె నయనాలు. నారాయణరావు ఆమెవంక కాస్సేపు, మౌనంగా చూశాడు.

"నిజమే మరి!" అనేసి సావిట్లోకి వచ్చేశాడు. రుక్మిణి యీ విషయాన్ని గురించి యిప్పటి కిప్పుడే ఆలోచించిందో, లేక ముందే ఆలోచించి పెట్టుకుందో అతని కర్థం కాలేదు. ప్రశ్నార్థకంగా ముఖం పెట్టుకుని కూర్చున్న, అతన్ని, టేబిలుమీది ఫోటోలోని రుక్మిణి, చిరునవ్వుతో పలకరించింది. ఏమిటీ పలకరింపు అని మరింత ప్రశ్నార్థకమైంది అతని ముఖభంగిమ, ★

## న్యూఢిల్లీ లేఖ

[6-వ పేజీ తరువాయి]

ఇది సంభవమే అనిపిస్తుంది. మిగతా 'గుణింపులు' మాత్రం అంత సమ్మగ్గవితగా తోచవు. ఒక పుకారు ప్రకారం, శాస్త్రిజీ హోం మంత్రి అయితే అపుడు వాణిజ్య పరిశ్రమల శాఖను విడగొట్టి, పరిశ్రమలను ఉక్కుశాఖలో జోడిస్తారని తెలుస్తోంది (వాణిజ్యం లేకుండా కేవలం పరిశ్రమలకు ఒకశాఖపెట్టాలని లోగడ ఒకసారి ప్రయత్నించి చూసి చాలా ఇబ్బందు లున్నాయని తేల్చారు.)

ఆపైన, ఉక్కు, ఇంధనాలు, గనులశాఖ లోంచి ఉక్కును వేరుచేసి ఒకశాఖ,మిగతా రెండిటితో మరొకటి పెడతారట. అపుడు కేంద్రమంత్రి సర్దార్ స్వరన్‌సింగ్‌కు వాణిజ్యం, పరిశ్రమలు, కంపెనీలా, ఉక్కు శాఖలను ఒప్పగిస్తారట. ఇంధనాల గనులశాఖమంత్రి కె. డి. మాలవీయను స్టేట్ మంత్రి హోదా నుండి మంత్రివర్గ సభ్యుడి హోదాకు (కాబినెట్ మినిస్టర్) పెంచుతారట. "అసాధ్యం" అనే మాట అవివేకుల నిఘంటువులో ఉంటుందని నెపోలియన్ అంటే అన్నాడుగాని ఈ "ఊహలు" చూట్టానికే బాగులేవు. ఇవి జరుగుతా యనిపించదు.

పండిట్ మాలవీయా సంగతిచూద్దాం. ఈ రోజున కాబినెట్ మంత్రులు పదముగ్గురున్నారు. వీరిలో ఉత్తర ప్రదేశ్‌కు చెందినవారు ఐదుగురు. విదేశీ వ్యవహారాలు, దేశీయాంగశాఖ వాణిజ్యం, పరిశ్రమలు, ఆహారం, వ్యవసాయం, నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖలు వీరిచేతుల్లో ఉన్నాయి. ఈ విధంగా యు. పి. వారు ఐదుగురు ఇన్ని ముఖ్య శాఖలపై ఆధిపత్యం వహిస్తే, అటు దక్షిణాదిన తమిళనాడు నుండిగాని, ఆంధ్రప్రదేశ్ నుండిగాని, ఒక్కరుకూడా ఇక్కడలేరు. రక్షణమంత్రి కృష్ణమీనన్ బొంబాయి ప్రతినిధి. కె. సి. రెడ్డి మైసూరు తరఫు. ఇలాంటి సితిలో ప్రధానమంత్రి మరొక ఉత్తర ప్రదేశ్ మంత్రి (మాలవీయ)కి కాబినెట్‌లో చోటు ఇచ్చి దక్షిణ భారతంలో మరింత అసంతృప్తి కలిగిస్తారా?

ఇక, సర్దార్ స్వరన్‌సింగ్ చాలా గట్టివాడే. మంత్రివర్గంలో ఆయన చేరినది సిక్కుల ప్రతినిధిగా. కాని ఒక్కటే చిక్కు-ఆయన నిజంగా సిక్కుల ప్రతినిధేనా? అని. అయితే, పంజాబులో సిక్కుల చిక్కులు పోగొట్టడానికి ఏమి సేవ చేశారు అని. ఈ దృష్ట్యా ఆలోచిస్తే ప్రధానమంత్రి సర్దార్‌జీకి నాలుగు శాఖలు ఒప్పచెబుతారని తోచదు.

ఇంతకీ మొట్టమొదట్లో చెప్పినట్టుగా పండిట్ పంత్ ఉపప్రధాని అయి, ప్రత్యేకంగా ఏ ఒక శాఖను చూడరు అన్నవదంతి మీదనే ఇదంతా ఆధారపడి ఉంది. ఆయన గనక యథాప్రకారం హోంశాఖ నిర్వహిస్తే కథేలేదు. ★